క్లుప్తంగా

అద్దంకి పరిశీలకుడిగా మారం వెంకారెడ్డి



చీమకుర్తి: అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడిగా చీమకుర్తికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈమేరకు గురువారం చీమకుర్తిలో మారం వెంకారెడ్డి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు అద్దంకి పరిశీలకుడిగా నియమించటంపై కృతజ్ఞతలు తెలిపారు. అద్దంకి నియోజకవర్గం తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలను అందిస్తానని ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మీడియాకు తెలిపారు.

కళ్లకలకతో జాగ్రత్త



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

అద్దంకి: వర్షాకాలంలో కనిపించే అంటు వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం కళ్లకలక వ్యాధి వేగంగా కనిపిస్తోందని డాక్టర్ రాజశేఖర్ అన్నారు. స్థానిక కేఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం విద్యార్థులకు కళ్లకలకపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శింగరకొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. మోహనరావు అధ్యక్షత వహించారు.

రైతులంతా శాస్త్రవేత్తలుగా మారాలి

అద్దంకి: రైతును ఆయా పంటల శాస్త్రవేత్తగా మార్చడమే పొలం బడి ఉద్దేశమని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ స్పష్టం చేశారు. మండలంలోని కలవకూరులో గురువారం పొలం బడి నిర్వహించారు. విత్తనశుద్ధి, పంట కోత వరకు 14 వారాల పాటు పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ఎలా చేయాలో చెప్పారు. వ్యవసాయం సంచాలకుడు జె. మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి పట్టణ సీఐగా రమేష్‌బాబు



అద్దంకి రూరల్: అద్దంకి పట్టణ నూతన సీఐగా బీ. రమేష్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు రూరల్ సీఐ ఉమేష్ పట్టణ సీఐగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించారు. రమేష్‌బాబు నెల్లూరు ఏసీబీ సీఐ పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈసందర్భంగా సీఐ విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యే దృష్టి పెడతానన్నారు. స్టేషన్‌లో సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అద్దంకి రూరల్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. గురువారం అద్దంకి నియోజకవర్గంలోని పీ. గుడిపాడులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభ సన్నహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభకు అద్దంకి నియోజకవర్గం నుంచి వేలాదిమంది హాజరు కావాలన్నారు. కర్నూలు నుంచి ప్రారంభమైన చలో హైదరాబాద్ గుంటూరు వరకు పర్యటన ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఇన్‌చార్జి వర్లదేవదాసు, జిల్లా కన్వీనర్ బుడంగుండ్ల లక్ష్మీ నరసయ్య, అద్దంకి మండల ఇన్‌చార్జి నాగిపోగు చక్రవర్తి పాల్గొన్నారు.

ఏల్చూరు వాసులకు హైదరాబాద్‌లో సన్మానం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన జువిశెట్టి శివమ్మ ఇటీవల బ్రెయిన్‌డెడ్‌తో మృతి చెందింది. ఆమె కుమారులు తల్లి అవయవాలను దానం దానం చేశారు. శివమ్మ కుమారులు హరిబాబు, నరేంద్రలను బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

ఆహ్లాదం.. ఆనందం





పార్కులో ఏర్పాటు చేసిన పచ్చదనం

- పిల్లలకు పార్కు సిద్ధం
- రూ. 20 లక్షలతో చిల్డ్రన్‌పార్కు, ఓపెన్ జిమ్
- సంతోషం వ్యక్తం చేస్తున్న నగరవాసులు
- నేడు ఎమ్మెల్యే కరణం చేతుల మీదుగా ప్రారంభం

చీరాల: ఉరుకుల పరుగుల జీవితం.. ఉదయం మొదలెడితే సాయింత్రం వరకు రోజువారి పనులు చేసుకుంటూ అలసిపోయి ఇంటికి వస్తుంటారు. కాసింత సమయం ఆహ్లాదంగా ఉదయం.. సాయింత్రం పచ్చని ప్రదేశంలో సేదతీరితే వచ్చే సంతోషమే వేరు. అంతేకాదు మానసిక ఆనందం కూడా కలుగుతుంది. దీంతో రోజూవారి పనిలో చురుకుగా చలాకీగా పనిచేసుకోవచ్చు. అంతేకాకుండా పాఠశాల నుంచి పిల్లలు పచ్చని పందిరిలో ఆడుకుంటే మానసిక దృఢత్వం అలవరుతుంది. చల్లని సాయంత్రం వేళ ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఆడుకోవడానికి ఎంతో ఇష్టపడతారు. పచ్చని మొక్కలు, ఆడుకోవడానికి సరిపడా సామగ్రి ఉంటే ఇక వారి ఆనందానికి అవధులు ఉండవు. పిల్లలకు ప్రత్యేకంగా పార్కును 30వ వార్డు సమీపంలో మున్సిపల్ ఓరియంటెడ్ ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో చిల్డ్రన్ పార్కు, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎన్‌ఆర్‌పీఎం హైస్కూల్, పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూళ్లలోనే విశాలమైన ప్రదేశం ఉంది. అలానే మున్సిపల్ కార్యాలయం వెనుక మున్సిపల్ పార్కు ఉంది. ఓవర్‌బ్రిడ్జి అవతల ఉన్న ప్రాంతాల వారికి ప్రత్యేకంగా పార్కు, జిమ్‌ను ఏర్పాటు చేశారు. అలానే ఉదయం, సాయంత్రం వేళల్లో అందరూ పార్కును వినియోగించుకునేందుకు సిమెంట్ బల్లలు, లైటింగ్, ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు.

నేడు ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభం..

ఓరియంటెడ్ ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన పార్కును శుక్రవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ చేతుల మీదగా పార్కును ప్రారంభించనున్నారు. శివారు ప్రాంతాలుగా పేరున్న వైకుంఠపురం, విఠల్‌నగర్, హరిప్రసాద్‌నగర్, ఉజిలిపేట, జవహర్‌నగర్, జయంతిపేట వాసులకు ఎంతగానో ఉపయోగపడనుంది, జిమ్ కోసం రైలు పట్టాలు దాటి వెళ్లకుండా ఉచితంగానే వ్యాయమం చేసుకునే అవకాశం ఉంటుంది. అలానే సెలవు దినాల్లో పిల్లలు ఆడుకునేందుకు ఆట సామగ్రిని ఏర్పాటు చేశారు. పెద్దలు సేద తీరేందుకు గాను సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు.

జిమ్ కోసం దూరప్రాంత్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు..



రైల్వేట్రాక్ పడమర వైపు ఉన్న వార్డు ప్రజలకు ఈపార్కు వలన ఎంతో ప్రయోజనం ఉంటుంది. జిమ్ కోసం రైలు పట్టాలు దాటుకుని వెళ్లిరావడం కష్టతరంగా ఉంటుంది. శివారు ప్రాంతాల వారికి ఈపార్కు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రజలందరూ పార్కును ఉపయోగించుకోవాలి.

– కరణం బలరాం, ఎమ్మెల్యే, చీరాల

శివారు ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగం..



చీరాల పట్టణంలో రైల్వే ట్రాక్ అవతల 11 వార్డుల ప్రజలు ఉన్నారు. వీరందరికి ఏదైనా అవసరమైతే రైలు పట్టాలు దాటి, ఓవర్ బ్రిడ్జి ద్వారా పట్టణంలోకి రావాలి. శివారు ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండేలా చిన్నారుల కోసం ప్రత్యేకంగా పార్కు ఏర్పాటు చేశాం. పార్కు, జిమ్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

– కరణం వెంకటేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి

సంక్షేమంతో పేదల జీవితాల్లో వెలుగులు



అనుబ్రోలువారిపాలెంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని పమిడిపాడు పంచాయతీ పరిధి లోగల అనుబ్రోలువారిపాలెం, కాకానిపాలెంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన బుక్‌లెట్‌ను వారికి అందిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీలు లేవన్నారు. కానీ ఆచరిత్రను తిరగరాసిన ఎకైక సీఎం మన సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా జగనన్నను సీఎంగా చేయాల్సిన బాధ్యత మీమీద ఉందని చైతన్య తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు పూటకో మాట గంటకో అబద్ధాలతో ప్రచారానికి సిద్ధమవుతున్నారని విమర్శించారు. ఇవన్నీ ప్రజలు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ సీపీ గెలుపును ఆపేదెవరికి లేదని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి, మాజీ సర్పంచ్ రావి శ్రీధర్, గ్రామ నాయకులు, మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుకు రోటరీ ఆర్థిక సాయం

చీరాల అర్బన్: ఇంటర్, పీజీ చదివే విద్యార్థుల ఫీజు నిమిత్తం రోటరీ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం స్థానిక రోటరీ భవనంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ సభ్యులు వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. జూనియర్ ఇంటర్ చదివే ఫజలుద్దీన్ అనే విద్యార్థికి డాక్టర్ ఐ.బాబూరావు, డాక్టర్ కొండలరావు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు ఫీజు నిమిత్తం రూ.10 వేలు అందించారు. దేవాంగపురికి చెందిన ఎమ్మెస్సీ నర్సింగ్ చదువుతున్న బండారు జగదీష్‌బాబుకు బండారుపల్లి హేమంత్‌కుమార్ రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, హరి నారాయణ, పార్వతి, డీపీ సురేష్, సుభాషిని, గుర్రం రాఘవరావు, ప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న రోటరీ సభ్యులు

సబ్సిడీ రుణాలకు 167 దరఖాస్తులు

అద్దంకి రూరల్: పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ పథకాల్లో సబ్సిడీ రుణాలకు 167 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పీడీ అర్జున్‌రావు తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆగస్టు 15వ తేదికి ప్రతి మండలంలో 50 మందికి కుట్టు మిషన్లు పంపిణి చేసేందుకు ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రవి, డీపీయం ఆచారి, శ్రీనిధి ఏజీఎం నాగబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవ: పీఎం ఈజీపీలో 97 రకాల సబ్సిడీ యూనిట్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని వైఎస్సార్ కేపీ ఏపీఎంబీ. సురేంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో యూనిట్‌కు రూ.1 లక్ష నుంచి రూ.10 లక్షల వరకు ఉన్నాయని లబ్ధిదారుల వాట పదిశాతం చెల్లిస్తే 35 శాతం సబ్సిడీ 55 శాతం బ్యాంకు రుణం అందజేస్తారని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ అర్జున్‌రావు

ప్రకృతి వ్యవసాయంతో పోషకాలు

చీరాల టౌన్: జీవామృతం ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు, కూరగాయల ద్వారా పోషకాలు అధికంగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా జీవిస్తారని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.రమణారెడ్డి సూచించారు. గురువారం మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో రంగినేని ప్రవీణ్ కుమార్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల తోటలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాలు, సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, స్వరూప, శిరీష, కవిత, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డలకు ఆరోగ్యం



సంతరావూరులో పౌష్టికాహారం అందజేస్తున్న వైద్యాధికారి సరోజ్

- వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



చీరాలలో సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మార్టూరులో కిట్ల పంపిణీలో జెడ్పీ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ



జాగర్లమూడిలో కిట్లు పంపిణీ చేస్తున్న అమ్మిరెడ్డి

చీరాల: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లతో మెరుగైన ఆరోగ్యం అందుతుందని వైద్యులు, నాయకులు తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గురువారం పట్టణంలోని 18వ వార్డులోని గంజిపాలెం, తెల్లగాంధీబొమ్మ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారద, 12వ వార్డు కౌన్సిలర్ మామిడాల రాములు పాల్గొన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, తుమ్మా శ్రీను, చిలుకోటి శ్రీను, ఎం.యశోధదేవి, ఏఎన్ఎం డి.భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పరమేశ్వరి, ఆర్.సురేఖ తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి): వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గర్భిణులు, బాలింతలకు వరమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన సంతమాగులూరు ఐసీడీఎస్ కేంద్రంలో ఇంటింటికీ సంపూర్ణ పోషణ పథకం కిట్ల పంపిణీ ప్రారంభించారు. ఒక్కొక్కరికి మూడు కేజీల బియ్యం, నూనె ప్యాకెట్, కందిపప్పు, ఐదు లీటర్ల పాలు, చిక్కీలు, ఖర్జూరం, బెల్లం అందజేస్తారని చెప్పారు.

యద్దనపూడి/మార్టూరు: గర్భిణులు, బాలింతలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి ఆకాంక్షించారు. గురువారం మండలంలోని జాగర్లమూడి అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఆయన అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మెలెమ్మ, పంచాయతీ కార్యదర్శి శరత్, ఎంపీటీసీ బి. సాంబశివరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. యద్దనపూడిలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లేరు రేణుకా బాలకోటేశ్వరావు, నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్టూరులో జిల్లా పరిషత్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ బాలింత, గర్భిణులకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. స్థానిక కిషోర్ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించిన ర్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శ్యామల, ఆయాలు, ఆశ వర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని 20వవార్డులోని ఎన్టీఆర్ కాలని, ఊరచెరువు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

చినగంజాం: సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కడవకుదురు–2 సచివాలయంలో సంతరావూరు వైద్యాధికారి డాక్టర్ కీర్తి సరోజ్ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీసీ సూపర్ వైజర్ జీ విజయప్రసన్న, ఏఎన్ఎం ఎం శారద, ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

మేదరమెట్ల: రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉండి పథకాలు, పత్రాలు పొందని వారిని గుర్తించి తక్షణమే లబ్ధి చేకూర్చడంలో అధికారులు, వలంటీర్లు ప్రత్యేక పాత్ర పోషించారని అలాంటి వారందరికీ ధన్యవాదాలు అని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో మొత్తం పదిహేను పంచాయతీల పరిధిలో 10,920 సర్టిఫికెట్లను ప్రజలకు అందచేసినట్లు చైతన్య తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, వైస్ ఎంపీపీ గోనుగుంట్ల నరేష్‌కుమార్, బల్లికురవ కన్వీనర్ చింతల పేరయ్య, జజ్జర ఆనందరావు, మాజీ ఎంపీపీ అన్నెం అంజిరెడ్డి, సాధినేని మస్తాన్‌రావు, మన్నె వేణు, మండల, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

– కొరిశపాడు మండలం పమిడిపాడులో రూ. 65 లక్షల వ్యయంతో 33 కేవీ ఇంటర్ లింక్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణచైతన్య అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా అద్దంకి డివిజన్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.మస్తాన్‌రావు మాట్లాడుతూ 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు గ్రామంలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఇస్తామన్నారు. పంచాయతీ పరిధిలో 1800 సంభాలు, 30 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

బల్లికురవ: బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు శుక్రవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బల్లికురవ మండలంలో కొప్పెరపాడు 1, కూకట్లపల్లి 1, నక్కబొక్కలపాడు 2, పాతమల్లాయపాలెం 1, వెలమవారిపాలెం 1, సంతమాగులూరు మండలంలోని బండివారిపాలెం 1, చవిటిపాలెం 1, గురిజేపల్లి 1, పుట్టావారిపాలెం 1, తంగేడుమల్లి–3 ఖాళీగా ఉన్నాయన్నారు. 9వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని 13 నుంచి 17 తేదీలోపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ప్రకటనలో చెప్పారు.

శిలీంద్ర నాశనులతో ప్రయోజనాలు

మార్టూరు: రైతులు వ్యవసాయానికి సన్నద్ధమౌతున్న తరుణంలో జీవ, శిలీంద్ర నాశనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖాధికారి బీ హనుమంతనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ వినియోగం వలన విత్తనశుద్ధి, నారు మడులను శుద్ధి చేయవచ్చన్నారు. ఎకరాకు 3 నుంచి 4 కిలోలు అవసరమౌతుందని అన్నారు. ట్రైకోడెర్మావిరిడి వలన వేరుకుళ్లు, నారు కుళ్లు, మట్టి ద్వారా వ్యాపించే తెగుళ్లను నివారించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రకటన

[illegible] 31/07/2023 [illegible]

త్రిపురం రామకృష్ణ
అడ్వకేట్ అండ్ నోటరీ
[illegible]

రేషన్ బియ్యం స్వాధీనం

కారంచేడు: పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని వ్యాపారులు అక్రమంగా తరలిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శరత్‌బాబు ఆధ్వర్యంలో అధికారులు పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీనివాసరావు వివరాల మేరకు.. గురువారం చీరాల వైపు నుంచి పర్చూరు వైపుకు టాటా ఏస్ ఆటోలో సుమారు 80 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారు. అందిన సమచారంతో వారు కారంచేడు వంతెన సమీపంలో పట్టుకున్నారు. బియ్యాన్ని పర్చూరు గోదాముకు తరలించగా, ఆటోను మాత్రం కారంచేడు పోలీసులకు అప్పగించారు.

నరసరావుపేట వెళ్లి పింఛన్ అందించి..

కారంచేడు: మండలం తిమిడెదపాడు గ్రామానికి చెందిన శాతర్ల సుబ్బారావు అనే వృద్ధుడు ఇటీవల ప్రమాదంలో వెన్నెముకకు గాయాలయ్యాయి. దీంతో ఆయన పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పింఛన్ ఇవ్వడానికి ఇంటికి వెళ్లిన వలంటీరు బడుగు శ్యాంబాబు తను ఇంటివద్ద లేడని, ఆసుపత్రిలో ఉన్నాడని తెలుసుకున్నాడు. తన సొంత బైక్‌పై నర్సారావుపేట వరకు ప్రయాణించి గురువారం పింఛన్ అందించాడు. దీంతో సుబ్బారావు వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపాడు.



ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ శ్యాంబాబు

తహసీల్దార్‌కు సన్మానం



తహశీల్దార్‌ను సత్కరిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

చీరాల టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమంలో చీరాల మండలాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపి చీరాల ఖ్యాతిని రెట్టింపు చేసిన తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సేవలు మార్గదర్శమని వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, శిఖాకొల్లి వెంకటేష్‌లు అన్నారు. గురువారం రాత్రి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు తహశీల్దార్, డీటీ సురేష్‌లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, వీఆర్వోలు ఉన్నారు.

నేడు వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ

బల్లికురవ: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక పరిషత్ కార్యాలయం వద్ద పంపిణీ చేస్తున్నట్లు ఐసీడీఎస్ సంతమాగులూరు ప్రాజెక్ట్ సీడీపీవో సుధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ముఖ్యఅతిథిగా హాజరవుతారని మండలంలోని ఏఎన్ఎంలు, సచివాలయ మహిళా పోలీసులు, హాజరు కావాలని సీడీపీవో ప్రకటనలో కోరారు.

